విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | శనివారం 25-01-2025 | సంపుటి : 06 | సంచిక : 254 | పేజీలు : 8 | వెల : రూ 3-00

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A:L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

## గోమతి నదీ కాలుష్యాన్ని మరచిపోతే ఎలా

### సిఎం యోగిపై సమాజ్‌వాది నేత మండిపాటు

లక్నో,జనవరి24 ): యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై సమాజ్ వాది పార్టీ విరుచుకుపడింది. లక్నోలోని గోమతి నదిలో కాలుష్యాన్ని ఎత్తిచూపుతూ యమునా నది పరిశుభ్రతపై ఆప్ కన్వీనర్ కేజీవ్రాల్‌పై యోగి చేసిన విమర్శలను తిప్పికొట్టింది. బిజెపి కేవలం ప్రశ్నలు మాత్రమే సంధిస్తుందని, సమాధానం ఇవ్వదని ఎస్‌పి నేత ఫక్రుల్ హసన్ చాంద్ ధ్వజమెత్తారు.

# వైఎస్ జగన్‌కు భారీ షాక్..

### రాజకీయాలకు గుడ్‌బై చెప్పిన విజయసాయి రెడ్డి



వైసీపీ సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాజకీయాలకు గుడ్‌బై చెప్పేశారు. పొలిటిక్స్ నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లుగా ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ప్రకటించారు. రాజ్యసభ సభ్యత్వానికి రేపు రాజీనామా చేస్తానని తెలిపారు. ఇది ఏ పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని తెలిపారు. ఏ రాజకీయ పార్టీలోనూ చేరడం లేదని స్పష్టం చేశారు. వేరే పదవులు, ప్రయోజనాలు, డబ్బు ఆశించి రాజీనామా చేయడం లేదని తెలిపారు.రాజకీయాలకు గుడ్‌బై చెప్పే నిర్ణయం పూర్తిగా తన వ్యక్తిగతమని విజయసాయి రెడ్డి తెలిపారు. తనపై ఎలాంటి ఒత్తిళ్లు లేవని.. తనను ఎవరూ ప్రభావితం చేయలేదని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉంటానని అన్నారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కు, తనను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతమ్మకు సదా కృతజ్ఞుడిని అని తెలిపారు. జగన్ గారికి మంచి జరగాలని కోరుకుంటున్నా అని ఆకాంక్షించారు.పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశానని విజయసాయి రెడ్డి తెలిపారు. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశానని పేర్కొన్నారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో తనకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

### నేరుగా అర్ధరాత్రి ఢిల్లీకి చేరిక
### కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ
### సాయంత్రం విజయవాడకు చేరుకున్న సిఎం





న్యూఢిల్లీ,జనవరి 24(ఆర్‌ఎన్ఎ): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఆయన నేరుగా దిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నార్త్‌బ్లాక్‌లోని ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. సుమారు 45 నిమిషాలపాటు కొనసాగిన ఈ భేటీలో.. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు. ఫిబ్రవరి 1న కేందప్రభుత్వం బ్జడెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరఫున విజ్ఞప్తులను ఆమె

ముందుంచారు. వైజాగ్ స్టీల్‌ఎ÷-లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి సీఎం ప్రస్తావించినట్లు సమాచారం.

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం ద్వారా భారీగా పెట్టుబడుల ఆకర్షణ కోసం నెట్‌వర్క్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగిసింది. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రముఖ సంస్థల సీఈవోలు, అధిపతులు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వివిధ రంగాలకు చెందిన సుమారు 15 అత్యున్నత వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా గడిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అందుకు అనువైన పరిస్థితులను వివరించారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం అర్ధరాత్రి పొద్దుపోయిన తర్వాత దిల్లీకి చేరుకున్నారు.

దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందు వరకు సీఎం వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం చర్చలు జరిపారు. ప్రఖ్యాత పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్ ఛైర్మన్ ఆండ్రీ హాఫ్‌మన్‌తో సమావేశమయ్యారు. యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్‌తోనూ భేటీ అయ్యారు. దావోస్‌లో 4 రోజులపాటు వివిధ రంగాలకు చెందిన వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం తీసుకొచ్చిన పాలసీల గురించి చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలు.. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాల గురించి వివరించారు. ఇక్కడి అనుకూల పరిస్థితులను స్వయంగా వచ్చి పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆహ్వానించారు. ఢిల్లీలో ఆయనకు మాజీ ఎంపి కంభంపాటి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం శుక్రవారం గన్నవరం విమానాశ్రయం చేరుకున్నారు. మంత్రి కందుల దర్గేశం ఘనంగా స్వాగతం పలికారు.

## రాజమండ్రి ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై విచారణకు కేంద్ర మంత్రి ఆదేశం




అమరావతి : ఏపీలోని రాజమండ్రి ఎయిర్‌పోర్టులో ( ప్రమాదంపై కేంద్ర విమానాయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. శుక్రవారం ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్ భవన పనులు జరుగుతుండగా కొంతభాగం కుప్పకూలింది దీంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు క్షేమంగా బయటపడ్డారు.దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి రామ్మోహన్‌నాయుడు రాజమండ్రి ఎయిర్‌పోర్టు ఘటన విషయం తెలుసుకుని ఎయిర్‌పోర్ట్ అథారిటీ, పౌరవిమానయాన అధికారులతో మాట్లాడారు. ఘటనపై విచారణ జరిపి వెంటనే తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.రాజమండ్రి విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదాను కల్పించేందుకు 2023లో నాటి కేంద్ర విమానాయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కొత్త టెర్మినల్ భవన పనులకు భూమి పూజ చేశారు. సుమారు రూ. 350 కోట్లతో కొనసాగుతున్న పనులు కొనసాగుతున్నాయి. ఈ ఎయిర్‌పోర్ట్ భవిష్యత్తులో రాత్రివేళ కూడా విమానాల ల్యాండింగ్ అయ్యేలా, టేకాఫ్ తీసుకునేలా విస్తరించడానికి చర్యలను తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. ప్రస్తుతం రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి వారానికి 126 ఫ్లైట్ల రాకపోకలు సాగిస్తున్నాయి. రాజమండ్రి- హైదరాబాద్, రాజమండ్రి- చెన్నై, రాజమండ్రి- బెంగళూరుకు విమానాలు నడుస్తున్నాయి. ఇప్పుడున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దీన్ని మరింత విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది.

## మాపై కక్షతో అమరావతిని అడ్డుకున్నారు

### అడ్డంకులను అధిగమించి మూడేళ్లలో పూర్తి చేస్తాం

### మంత్రి నారాయణ స్పష్టీకరణ

అమరావతి,జనవరి24(ఆర్‌ఎన్ఎ): మాపై కక్షతో గత జగన్ ప్రభుత్వం అమరావతి నిర్మాణాలను ఆపేసిందని మంత్రి నారాయణ అన్నారు. అయితే అడ్డంకులను అధిగమించి మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యాధునిక నగరంగా అమరావతిని రూపొందిస్తామని అన్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి.. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడారు.ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రాజధానిని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి.. మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించాం. రాష్ట్ర స్థాయి అధికారులందూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్‌లు డిజైన్ చేశాం. విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అండర్ గ్రౌండ్‌లో ఉండేలా డిజైన్ రూపొందించాం' అని మంత్రి నారాయణ తెలిపారు.

## 17 మతపరమైన ప్రదేశాల్లో మద్యంపై నిషేధం..క్యాబినెట్ నిర్ణయం

భోపాల్: మతపరమైన ప్రదేశాల్లో మద్యంపై నిషేధం విధిస్తూ మధ్యప్రదేశ్ మంత్రివర్గం శుక్రవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ఎక్సైజ్ పాలసీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈ నిర్ణయం కూడా అమలవుతుంది. మహేశ్వర్‌లో జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రకటించారు.అధికారిక సమాచారం ప్రకారం, 1 నగర నిగమ్, 6 నగర్ పాలిక, 5 నగర్ పరిషత్, రూరల్ పంచాయతీల్లో మద్యంపై నిషేధం విధించారు. వీ మాండసౌర్, అమర్‌కంటక్, మాండ్లా (నర్మదా ఘాట్), ముల్తాయ్, కుండల్‌పూర్, చిత్రకూట్, బర్మన్, పన్నా ఉన్నాయి. వీటికి మత ప్రాధాన్యత కలిగిన ప్రదేశాలుగా మంచి పేరుంది.ఉజ్జయిని, ఓంకారేశ్వర్‌లు జ్యోతిర్లింగాలుగా ప్రసిద్ధి చెందగా, మైహర్ ప్రముఖ శక్తిపీఠంగా ఉంది.

# ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులు

### ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియ పూర్తి

### పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి,జనవరి24(ఆర్‌ఎన్ఎ): ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ ప్రకటించారు. రాజధానిలో శాశ్వత సచివాలయం, హైకోర్టు భవనాల పునాదులలో నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు. టవర్లు, హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటి పంపింగ్ వద్ద జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధాని పనులకు సంబంధించి ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలలోగా టెండర్ల పక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి రెండవ వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. న్యాయపరమైన అంశాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమైందన్నారు. 2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5 లో ఒకటి గా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించామన్నారు. అధికారులు, ఉద్యోగులు, జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4,053 అపా÷-టం÷-మెంట్లు పనులు ప్రారంభించామని చెప్పారు. తమపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలు ఆపేసిందన్నారు. అసెంబ్లీ ని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి సమావేశాల నిర్వహణతోపాటు మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా చేయాలని డిజైన్ చేశామన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు అందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్ లు డిజైన్ చేశామని చెప్పారు. కోటి 3 వేల చదరపు అడుగులతో భవనాలు డిజైన్ చేసి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ నీళ్ళలో పెట్టేసిందని ఆరోపించారు. నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేయించామని మంత్రి చెప్పారు. విద్యుత్ లైన్ లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్ లో ఉండేలా డిజైన్ చేశామన్నారు. గత ప్రభుత్వం మొత్తాన్ని అడవిగా మార్చేసిందని విమర్శించారు న్యాయపరమైన కారణాలతో పనుల ప్రారంభం ఆలస్యం అయిందని, ఇప్పటి

## ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగే..

### అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి
### మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ,జనవరి24(ఆర్‌ఎన్ఎ): కూటమి ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం, గుడిమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 51 లక్షలతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర గృహ నిర్మాణం; సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.. నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. తొలుత గుడిమెట్ల



శివారు లక్ష్మీపురంలో హౌసింగ్ కాలనీ వరకు జిల్లా ప్రజాపరిషత్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ రాత్రనక పగలనకా కష్టపడుతు న్నారని పేర్కొన్నారు.

# సంపాదకీయం

శనివారం 25-01-2025

## కుంభమేళలో ఎందుకు స్నానం చేయాలి

ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి మన భారత దేశంలో కుంభమేళా జరుగుతుంది. ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో గంగా మధ్యప్రదేశ్ ఉజ్జయినీలో సిప్రా మహారాష్ట్ర నాసిక్‌లో గోదావరి ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునల సంగమంలో కుంభమేళా జరుగుతుంది. ఈ నాలుగు ప్రదేశాల్లో లక్షల జనం అక్కడి నదుల్లో స్నానాలు చేస్తుంటారు. తమ పాపాలు కడిగివేయబడతాయనీ, తమకు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయనీ, భవిష్యత్తులో తమకు, తమ కుటుంబానికీ అంతా మంచే జరుగుతుందనీ ఆశపడుతుంటారు. ఆశ పడడంలో తప్పు లేదు గాని మంచి జరుగుతుందన్న దానికి ఆధారాలు లేవు. కుంభమేళా శతాబ్దాలుగా కొనసాగుతున్నా ఆధారాలు మాత్రం ఇప్పటికీ కనిపించడం లేదు ఈ కుంభమేళాకు మూలాలు ఎక్కడ? అది ఎలా ప్రారంభమైంది? కాలక్రమంలో మార్పులు చేర్పులతో, వక్రీకరణలతో అంధ విశ్వాసాలకు ఎలా ఆలవాలమైందీ? తెలుసుకోవాలంటే సాధారణ శకం ఏడవ శతాబ్దంలోకి వెళ్లాలి. ఆ కాలంలో ఉత్తర భారత దేశాన్ని ఏక రాజ్యాధికారంలోకి తెచ్చిన చక్రవర్తి హర్షుడి గూర్చి తెలుసుకోవాలి. ఆయన “దాన వీరుడు”గా ఎలా గుర్తింపు తెచ్చుకున్నాడో.. తెలుసుకోవాలి! చక్రవర్తి హర్షుడి పేరు మనకు కొత్తేమీ కాదు. చరిత్ర పాఠాల్లో చదువుకున్నదే !సాధారణ శకం 590 647 మధ్య జీవించినవాడు. 606 నుండి 647 వరకు పరిపాలించినవాడు. ఒకవైపు యుద్ధాలు చేస్తూ సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, ప్రజలను శాంతియుతంగా పరిపాలించడంలోనూ ఆయన తనకు తానే సాటి అని అనిపించుకున్నవాడు. కుంభమేళా ఈ బౌద్ధ చక్రవర్తి హర్షుడు రూపొందించుకున్న సంప్రదాయం.హర్షుడికి ‘శిలాదిత్య’ అనే బిరుదు ఉండేది. ఏడవ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించిన చీనీ యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ రచనల్లో విషయాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయన రచనకు తర్వాత కాలంలో హిందీ అనువాదం కూడా అందుబాటులో కొచ్చింది. అందువల్ల ఏమాత్రం అనుమానం లేకుండా, మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. హర్షుడికి యుద్ధ వీరుడిగా ఎంత పేరుందో దాన వీరుడిగా అంతకన్నా ఎక్కువ పేరుంది. దయార్ద్ర హృదయుడు కాబట్టే, ప్రజలు ఆయనను కోరుకుని రాజును చేశారు. తమ ప్రియ బాంధవుడిగా భావించారు. ఆ రోజుల్లో ఆయన చేపట్టిన దానధర్మాలను ఇప్పుడు మనం చేస్తున్న కుంభమేళాకు కొంత సంబంధముంది. ఇప్పుడు మనం చూస్తున్నది వైదిక ధర్మప్రబోధకులు తయారు చేసిన మేళా! హర్షుడు ప్రారంభించినప్పుడు దాని ఉద్దేశం వేరు. హర్షుడి రాజధాని కనౌజ్ (ఉత్తరప్రదేశ్). ఆయన త్రివేణి సంగమానికి వెళ్లి, అక్కడి నుండి అందరికీ దానాలు చేసేవాడు. ఆయన ఇచ్చే దానాలు స్వీకరించాలని జనం దూరదూర ప్రాంతాల నుండి తరలివచ్చేవారు. ఆ ప్రదేశాన్ని ‘మహాదానభూమి’ అని అనేవారు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. తరువాత స్థానికంగా ఉన్న భిక్షులను, మేధావులను, పండితులను గౌరవించి వారికి కానుకలు ఇచ్చి సాగనంపేవాడు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ అధ్యాపకుల్ని సత్కరించి కానుకలిచ్చేవాడు. ఆ తర్వాత ఇతర మతాలు పాటించేవారిని కూడా పిలిచి, మర్యాద పూర్వకంగా కానుకలు సమర్పించేవాడు. తరువాత వరుసలో విధవరాండ్రు, దుఃఖితులు, దరిద్రులు, రోగులు, అంగవైకల్యం ఉన్నవారు. ప్రార్థనా స్థలాల్లో పని చేసే మహంతులు, పాండాలు, పూజారుల వంటి వారికందరికీ వరుసగా దానాలు చేసేవాడు. తన చేతి వేళ్లకు ఉన్న ఉంగరాలు, మెడలోని రత్నాల హారాలు మొదలైన వాటిని కూడా దానం చేసేవాడు.ప్రజాధనం ప్రజలకు చేరిందంటే అంతకన్నా సార్థకత ఏముంది?” అని ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునేవాడు. ఇలాంటి విషయాలన్నీ హ్యూయన్‌త్సాంగ్ నోట్స్ వల్ల తెలుస్తున్నాయి. హర్షచక్రవర్తి దానగుణం ఏ స్థాయిలో ఉండేదో తెలుసుకోవడానికి ప్రచారంలో ఉన్న ఒక కథను పరిశీలిద్దాం ఒకసారి ఆయన త్రివేణి సంగమం చేరుకుని మహాదాన భూమి నుండి దానాలు చేశాడు. వంటి మీద ఆభరణాలు, చేతి ఉంగరాలు పైన ఉన్న వస్త్రాలు అన్నీ దానం చేశాడు. మొలకు ధోవతి తప్ప ఏమీ మిగలలేదు. అప్పుడు ఒకడు వచ్చి ‘రాజా’ అని చేయి చాపాడు. అప్పుడు ఇక ఏం చేయాలో తోచక, హర్షుడు పక్కన ఉన్న మహిళను అభ్యర్థించి ఓ కండువా తీసుకున్నాడు. ఆ కండువా తను చుట్టుకుని తన విలువైన ధోవతిని ఆ చేయి చాపి నిలుచున్నవాడికి అందించాడు.ఒంటి మీద ఉన్న గుడ్డలతో సహా ఆయన ప్రజలకు దానం చేసే వాడని ఆ కథ చెపుతుంది. దాని ఆధారంగా వైదిక ప్రబోధకులు నగ్న సన్యాసుల్ని, నాగ బాబాల్ని, అఘోరాల్ని కుంభమేళాలో చేర్చారు. ఉన్నదంతా ప్రజలకు, సమాజానికి దానమివ్వాలని శిలాదిత్య హర్షచక్రవర్తి చెపితే, దాన్ని కుంభమేళాగా మార్చి నీటిలో మునిగితే చాలు సర్వపాపహరణ జరుగుతుందని ఊదరగొట్టారు. హర్షుడు ప్రారంభించిన ఆ సంప్రదాయం ఆయన తర్వాత కూడా కొంత కాలం కొనసాగింది. జమిందారులు, ధనవంతులు, కొందరు ఆ మహాదాన భూమికి వచ్చి, నదీ స్నానాలు చేసి తమ దగ్గరున్న ధనం, బంగారం దానం చేసి వెళ్లేవారు.

# ప్రశాంతమైన వాతావరణం లో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి

### ఎన్టీపీసీలో కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం

### భద్రత ఏర్పాట్ల పై సమీక్ష

గోదావరిఖని జనవరి 24, (న్యూస్ పల్స్) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అధ్యక్షతన ఈ నెల 28 వ తేదీన జిల్లా పరిషత్ పాఠశాల, జ్యోతి నగర్ ఎన్టీపీసీ లో జరిగే ఎన్టీపీసీలో 2400 మెగా వాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కు సంబందించి పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఎన్టీపీసీ, రెవిన్యూ అధికారులు, ఇతర శాఖ ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశం లో పటిష్టమైన భద్రత బందోబస్త్ ఏర్పాట్లు, కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలు, ఎన్ని గ్రామాలు, ఎంతమంది ప్రజలు హాజరు అవుతారు, సమావేశం లో పాల్గొనే ముఖ్యమైన వారి లిస్ట్ గురించి, పాస్ ల ఇష్యూ, బారికేటింగ్ ఏర్పాటు, మీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, ఆఫిషల్స్ వచ్చే దారిలో బందోబస్త్ మరియు పబ్లిక్ వచ్చే దారిలో క్యూ ఆర్టి టి ల ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ పబ్లిక్ గ్యాలరీ లో పోలీస్ సిబ్బంది ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, పార్కింగ్ స్థలాలు గురించి, పబ్లిక్ భోజనాలకి సంబందించిన ఏర్పాటు స్థలం, ఎప్పటి నుండి ఇప్పటివరకు మీటింగ్ కార్యక్రమం, సమావేశం లో ఏర్పడే ప్రధాన సమస్యలు, వాటిపై ముందస్తు చర్యల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వేణు , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, చందన్ కుమార్ సమంత, ఎన్టీపీసీ, సిజీఎమ్, బి. కె. శికధర్ బినోయ్ జోషి ఏజీఎం ప్రవీణ్, డీజీఎం హెచ్ఆర్ , కె. వి. రావు, డి జీ ఎం , బి గంగయ్య ఆర్డీవో పెద్దపల్లి, ది. వి. కె శాస్త్రి ఎం. వాసంతి తహసిల్దార్ కమాన్పూర్, జ్యోతి తహిసిల్దార్ పాలకుర్తి, తూము రవీందర్, తాసిల్దార్, అంతర్గం, టి రాజలింగు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, కుమారస్వామి తహసిల్దార్ రామగుండం, బిక్షపతి, ఇ ఇ , టీజీపీసీబీ రా ఓ రామగుండం, వీరేష్, ఏ ఇ ఇ ,టీజీపీసీబీ, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కుమార్, అంతర్గం ఎస్ఐ వెంకట్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి,ఎన్టీపీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం..

### ట్రంప్ ఆదేశాలతో 500 మందికిపైగా అరెస్ట్




న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ వలసదారులను అరెస్ట్ చేయిస్తున్నారు. తాజాగా దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడిన సుమారు 500 మందికిపైగా వలసదారులను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. వందలమందిని దేశం నుంచి పంపించేశారు వలసదారుల అరెస్ట్‌పై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ స్పందించారు. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో అధికారులు ఇప్పటి వరకూ 538 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్టైన వారంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిన నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారేనని తెలిపారు. అంతేకాకుండా సైనిక విమానాల్ని ఉపయోగించి వందలాదిమందిని బహిష్కరించినట్లు తెలిపారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధ్యక్షుడు ట్రంప్ నెరవేరుస్తున్నట్లు కరోలిన్ వివరించారు.కాగా, అక్రమ వలసలదారుల బహిష్కరణకు సంబంధించి తీసుకొచ్చిన కీలక బిల్లుకు యూఎస్ కాంగ్రెస్ ఇటీవలే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దొంగతనాలు, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకునేలా ఈ బిల్లును రూపొందించారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ ఆమోదించిన అత్యంత ముఖ్యమైన ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బిల్లు ఇదే అని అక్కడి అధికారులు పేర్కొంటున్నారు. దేశంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు ఉన్నారని, వేల వేల సంఖ్యలో హంతకులు కూడా ఉన్నారని, వారందర్నీ అణిచివేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో ప్రస్తుతం 11 వేల మంది హంతకులు జీవిస్తున్నట్లు చెప్పారు. దాంట్లో 48 శాతం మంది.. ఒకరి కన్నా ఎక్కువ మందిని హతమార్చినట్లు ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో జైళ్లలో ఉన్న వారు అమెరికాకు వచ్చేస్తున్నట్లు తెలిపారు. వెనిజులాలో క్రైం రేటు 78 శాతం తగ్గినట్లు ట్రంప్ చెప్పారు. విదేశాల్లోని వీధి గ్యాంగ్‌లు ఇప్పుడు అమెరికాకు వచ్చేశాయని, ఆ ముఠాల ఆగడాలను కొలరాడో, లాస్ ఏంజిల్స్‌లో చూస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. పీవ్ రీసెర్చ్ సెంటర్ ప్రకారం.. అమెరికాలో 40 లక్షల మంది మెక్సికన్లు అక్రమంగా జీవిస్తున్నారు. 2022లో సరిహద్దు ద్వారా సుమారు లక్షన్నర మంది మెక్సికన్లు అమెరికాలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అమెరికాకు వలస వెళ్తున్న వారిలో భారత్, చైనా, వెనిజులా, క్యూబా, బ్రెజిల్, కెనడా దేశస్థులు ఉన్నారు.

# త్వరలోనే మహారాష్ట్రకు మూడో డిప్యూటీ సీఎం : సంజయ్ రౌత్



న్యూఢిల్లీ: మహారాష్ట్ర ప్రభుత్వంపై శివసేన (యూటీబీ) నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే మహారాష్ట్రకు మూడో డిప్యూటీ సీఎం వస్తారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే కు పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. షిండే వర్గానికి చెందిన శివసేన నుంచే కొత్త అభ్యర్థి ఉంటారని పేర్కొన్నారు.‘ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న ఏక్‌నాథ్ షిండేకి పెద్దగా ప్రాధాన్యత లేదు. మహారాష్ట్రకు త్వరలోనే మూడో డిప్యూటీ సీఎం వస్తారు. షిండే వర్గానికి చెందిన నేతనే రాష్ట్రానికి మూడో డిప్యూటీ సీఎం అవుతారు’ అని సంజయ్ రౌత్ మీడియా ప్రతినిధులతో వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా శివసేన రెండుగా విడిపోవడంపై కూడా సంజయ్ రౌత్ స్పందించారు. ఈ మేరకు ఏక్‌నాథ్ షిండేపై సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈడీ, సీబీఐలకు భయపడి వారు పారిపోయారన్నారు. శివసేన (యూటీబీ) మాత్రం అన్నింటికీ తట్టుకుని బలంగా నిలబడుతోందన్నారు.

# 50 లక్షల ఖరీదైన 20,000 మద్యం బాటిళ్లు సీజ్




న్యూఢిల్లీ: ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే గత వారం రోజుల నుంచి ఢిల్లీలో ఎక్సైజ్ అధికారులు సుమారు 50 లక్షల ఖరీదైన 20 వేల మద్యం బాటిళ్ల(ను సీజ్ చేశారు. సీజ్ చేసిన దాంట్లో 15,376 లీటర్ల దేశీయ, విదేశీ అక్రమ మద్యం ఉన్నది. 1.5 కోట్ల విలువైన 32 వాహనాలను కూడా పట్టుకున్నారు. అక్రమ మద్యం సీజ్ కేసులో ఇప్పటి వరకు 52 కేసులను రిజిస్టర్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత సీజ్ చేసిన మొత్తం మద్యంలో 25 శాతం ఎక్సైజ్ శాఖదే ఉన్నది. హర్యానాతో పాటు ఇతర సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న అక్రమ మద్యాన్ని పట్టుకునేందుకు ఎక్సైజ్ ఇంటెలిజెన్స్ బ్యూరో తీవ్రంగా పనిచేస్తున్నది. 70 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు.

## కమలాపూర్ గ్రామసభలో తీవ్ర ఉద్రిక్తత

హన్మకొండ,కమలాపూర్ గ్రామసభలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ నాయకులు వర్సెస్ బీఆర్ఎస్ నాయకులు గా గ్రామసభ మారిపోయింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లిస్ట్ పై అధికారులను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నిలదీసారు. మీ హయాంలో ఏమి చేయలేదు. మా ప్రభుత్వం అన్ని చేస్తుందని కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కౌశిక్ రెడ్డి పై టమాటాలు విసిరారు. దాంతో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నాయకుల పై కుర్చీలు విసిరేసారు. పోటాపోటీగా ఇరువర్గాలు నినాదాలు చేసుకున్నారు. పోలీసులు భారీగా మోహరించారుఏ. ఇరువర్గాలకు సర్ది చెప్పే ప్రయత్నం చేసారు.

# సీఎం రేవంత్ రెడ్డి దావోస్ టూర్ బోగస్.. మండిపడ్డ మన్నె క్రిశాంక్




హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి దావోస్ టూర్‌ను బోగస్ టూర్‌గా మార్చారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. గతంలో మాదిరిగానే సీఎం రేవంత్ దావోస్ పర్యటన అబద్ధాలతో గడిచిందని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. దావోస్ పెట్టుబడులపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు ఓ మాట, అధికారంలో ఉన్నపుడు ఓ మాట మాట్లాడుతున్నారని మన్నె క్రిశాంక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల ద్వారా కంపెనీలకే లాభం తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదు అని రేవంత్ రెడ్డి గతంలో ఉన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కూడా దావోస్ పెట్టుబడులతో ఉపయోగం లేదన్నారు. ఇప్పుడు మాత్రం పెట్టుబడులపై సీఎం రేవంత్ ఊదర గొడుతున్నారు. దావోస్‌లో గత సంవత్సరంలో వచ్చిన పెట్టుబడులు రూ. 40 వేల కోట్లు అని ప్రభుత్వం ప్రకటించింది. అందులో ఇప్పటివరకు వచ్చినవి ఏమీలేవు. అదానీ, జేఎస్‌డబ్ల్యూ, ఉబర్, గోడి ఇండియా లాంటి సంస్థలు పెట్టుబడులకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలు ఏవీ వాస్తవ రూపం దాల్చలేదు. భట్టి విక్రమార్క కూడా దావోస్ పెట్టుబడులు కేవలం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ మాత్రమే అన్నారు అని మన్నె క్రిశాంక్ గుర్తు చేశారు. మేఘా కంపెనీని రేవంత్ ఈస్ట్ ఇండియా కంపెనీతో పోల్చారు. ఈస్ట్ ఇండియా కంపెనీ యూరోప్‌లోనే ఉంది. దావోస్ కూడా యూరోప్‌లో ఉంది. మేఘా కంపెనీ యూరోప్‌కు చెందినదనే దావోస్‌లో ఒప్పందం కుదుర్చుకున్నారా..? సన్ సంస్థ ఎండీ దావోస్‌లో లేకున్నా ఉన్నారని ఆయనతో ఒప్పందం కుదుర్చుకున్నామని సీఎంవో తప్పుడు ప్రకటన ఇచ్చింది. రాష్ట్రానికి సీఎంగా ఉన్న వ్యక్తి తప్పుడు సమాచారం ఇవ్వొచ్చా..? సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సంఘ్వీ స్థానంలో వేరే వ్యక్తితో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో దిగారు. అమెజాన్ సంస్థ పెట్టుబడులు కూడా కేసీఆర్ హయాంలో వచ్చినవే.. ఇప్పుడు వచ్చాయని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు అని మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. పాకిస్తాన్‌కు చెందిన సంస్థ మెయిన్ హార్ట్ ఎండీతో రేవంత్ మరోసారి సమావేశమయ్యారు. మూసీ అభివృద్ధి పేరిట పాకిస్తాన్ సంస్థకు కాంట్రాక్టు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది. డెస్టినేషన్ వెడ్డింగ్స్ చూశాము. ఇప్పుడు రేవంత్ రెడ్డి దావోస్‌లో మన రాష్ట్ర కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలు కుదుర్చుకుని డెస్టినేషన్ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌గా మార్చారు. గతంలో కుదిరిన ఒప్పందాలు ఎంత వరకు వాస్తవ రూపం దాల్చాయో శ్వేత పత్రం ప్రకటించాలి. బోగస్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని రేవంత్ ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్న కొన్ని కంపెనీల పేర్లు అసలు మనుగడలోనే లేవు. దావోస్ అంటే బోగస్‌గా మార్చిన ఘనత రేవంత్ రెడ్డిదే. సీఎం దావోస్ టూర్ కామెడీ సర్కస్‌గా మారింది. అంకెల గారడీ తప్ప పెట్టుబడుల లెక్కల్లో వాస్తవం లేదు అని మన్నె క్రిశాంక్ తెలిపారు. రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందు టెకీయే అన్న వాస్తవాన్ని రేవంత్ మరచినట్టున్నారు. పంప్డ్ స్టోరేజిపై అనేక పెట్టుబడులు కుదిరియాంటున్నారు. అసలు ఎనర్జీ పాలసీయే రూపొందించలేదని భట్టి విక్రమార్క అంటున్నారు. పాలసీ లేనిది ఒప్పందాలు ఎలా కుదుర్చుకుంటున్నారు..? డాటా సెంటర్లు వస్తున్నాయంటే కేసీఆర్ హయాంలో మెరుగుపడ్డ విద్యుత్ వ్యవస్థే కారణం. కేసీఆర్ పేరు తీసుకోవడానికి రేవంత్ నామోషే.. ఎవరెవరి పేర్లో చెబుతున్నారు. కేటీఆర్ కృషి వల్లే తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయి. చంద్రబాబు బిల్ గేట్స్ వంటి వారితో సమావేశమయ్యారు. రేవంత్ రెడ్డేమో మేఘా కృష్ణా రెడ్డి, పిచ్చారెడ్డితో భేటీ అయ్యారు. ఇక్కడి వాళ్ళతో భేటీ కావడానికి దావోస్ దాకా వెళ్లాలా..? జయేష్ రంజన్ కూడా రేవంత్ సహవాసంతో అబద్దాలు నేర్చుకున్నారు. ప్రచార ఆర్భాటాలు బంద్ చేసి పెట్టుబడులపై శ్వేత పత్రం ప్రకటించాలి. టెకీలను అవమానపరుస్తున్న రేవంత్ రెడ్డి.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గెలుపులో టెకీ మస్క్ పాత్ర ఉందని మరచిపోవద్దు అని మన్నె క్రిశాంక్ సూచించారు.

# శ్రీకాకుళంలో జీడీపప్పు రైతులకు టెన్షన్

శ్రీకాకుళం, జనవరి 24, శ్రీకాకుళం జిల్లాలో పలాసజీడిపప్పుకు అంతర్జాతీయంగా పేరుంది. అందుకే ఈ పట్టణానికి ఆనుకొని ఉన్న పరిసర ప్రాంతాల్లో జీడిపంట పండిస్తారు. ఈసారి జీడి పంట ఆశాజనకంగా ఉందని రైతులు అంటున్నారు. అయితే జనవరిలో కురిసే మంచు, ఇతర చీడపీడలను తలుచుకొని రైతులు భయపడిపోతున్నారు. అయితే చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే సమస్య ఉండదని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జీడి పూత దశలో ఉంది. సాధారణంగా జీడిలో పూత అక్టోబర్, నవంబర్ నెలల్లో మొదలై జనవరి, ఫిబ్రవరి వరకు వస్తుంది. జీడిచెట్టుకు వచ్చిన పూతలో సుమారు 200 నుంచి 800 వరకు పూలు వచ్చిన ఆ స్థాయిలో మిగిలేది ఉండదు. జీడిపూతకు రావాలంటే సుమారు 25 రోజుల నుంచి 30 రోజులు పొడి వాతావరణం ఉండాలి. కానీ అదే టైంలో మంచు కురవడంతో ఏటా పూత నిలవడంలేదని రైతులు వాపోతున్నారు. మంచుకు తోడు టి దోమ జీడిమామిడిలో లేత చిగుళ్లు, పూత, పూత కాడలను, చిన్న కాయల రసం పీల్చడంతో నష్టం వాటిల్లితుంది. రసం పీల్చడంతో వచ్చే కాయలపై, చిగుర్లపై ఆ ప్రభావం పడుతోంది. దీంతో పంటనాశనమవుతుంది. దీనికి కొన్ని మందులు పిచికారీ చేస్తే సరిపోతుందని అధికారులు చెబుతున్నారుచెట్లు చిగురించినప్పుడు లీటరు నీటికి ల్యాండా సైహాలో త్రిన్ 0.6 మిల్లీ లీటర్లు లేదా అసిటామాప్రిడ్ 0.5 గ్రాములు కలిపి మొదట పిచికారీ చేయాలి. పూత కొమ్మలు కనిపించినప్పుడు రెండు, మూడు వారాల తరువాత ఇమిడాక్లోప్రిడ్ 0.6 మి.లీ లీటరు లేదా ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ, లీటర్ నీటికి కలిపి రెండోసారి పిచికారీ చేయాలి. కాయలు గోలీ సైజులో ఉన్నప్పుడు ల్యాండా సైహాలో త్రిన్ 0.6 మిల్లీ లీటర్లు లేదా ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ లీటర్ నీటికి కలిపి మూడోసారి పిచికారీ చేయాలి. వీటితో పాటు వేపనూనెను తగిన మోతాదులో కలిపి వాడటం వలన మంచి ఫలితాలు వస్తాయంటున్నారు.జీడిపప్పు అంటే ఇష్టం



లేని వాళ్ళు ఉండరు. ఇందులో పచ్చి జీడిపప్పుకి ఇంకా ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. తొలి దశలోనే పచ్చి జీడిపప్పుని ఎక్కువగా అమ్మకాలు చేస్తారు. వీటిని ఎక్కువగా నాన్‌వెజ్‌లో వేసుకుంటే మంచి రుచికరంగా ఉంటుంది. అందుకే దీనికి ప్రాధాన్యత ఎక్కువగా ఇస్తారు. కొంతమంది రైతులు వీటిని పచ్చిపప్పు దశలోనే అమ్మడానికి ప్రారంభిస్తే... మరికొందరు పిక్కలను ఏరి ఎండబెట్టి అమ్ముతారు.శ్రీకాకుళం జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో జీడి సాగు జరుగుతుండగా, అందులో ఉద్దాన ప్రాంతమైన వజ్రపుకొత్తూరు, పలాస, మందస, కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లోనే 75 వేల ఎకరాల్లో జీడి తోటలున్నాయని జిల్లా ఉద్యానవనశాఖ లెక్కలు చెప్తున్నాయి. ఎకరాకు కనిష్ఠంగా 350, గరిష్ఠంగా 400 కిలోల పిక్కల దిగుబడి ఉంటుంది. జీడి పంటపై ఆధారపడి కనీసం లక్ష కుటుంబాలు ఆధారపడి జీవిస్తాయని అంచనా.జీడి పంట చేతికి రావాలంటే నవంబర్ నుంచి మే నెల వరకు కష్టపడాలి. ఎరువులు, క్రిమి సంహారక మందులు, ప్రోనింగ్ (కొమ్మలు కత్తిరించడం), పిక్క ఏరడం వంటివి పనులు చేయాలి. వాటన్నింటికి కూలీలు అవసరమవుతారు. వీటన్నింటికి లెక్కలేస్తే ఎకరాకు రూ.38 వేలకు పైగానే పెట్టుబడి అవుతుంది. అన్ని సవ్యంగా జరిగితే ఎకరాకు మూడు నుంచి నాలుగు బస్తాల జీడిపిక్క చేతికొస్తుంది.స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఉద్దానం ప్రాంతంలో జీడి పంట పండించే వాళ్లు. ఇక్కడ పండే జీడిపప్పు చాలా నాణ్యమైంది. అందుకే విదేశాల్లో మంచి డిమాండ్ ఉంటుంది. పప్పు పలుకు సైజును బట్టి నాణ్యత నిర్ణయిస్తారు. మొదటి రకం జీడిపప్పు స్థానికంగా దొరకదు. ఇలా జీడి పప్పును 16 రకాలుగా గ్రేడింగ్ చేస్తారు. మొదటిది 180 గుడ్ల రకం. కిలోకు 180 వరకు మాత్రమే జీడిపప్పు వస్తుంది. ఇది వెయ్యిరూపాయల వరకు ఉంటుంది. దీన్నే ఎక్కువగా ఎగుమతి చేస్తుంటారు. రెండో రకం కిలోకు 210 మాత్రమే తూగుతాయి. దీన్ని 210 రకం అంటారు. నాణ్యత తగ్గే కొద్ది జీడిగుడ్ల సంఖ్య పెరుగుతూ ఉంటుంది. లాస్ట్‌ది జేహెచ్ రకం. ఇందులో పలుకులు ఉండనే ఉండవు. మొత్తం చీలిపోయిన జీడిపప్పు ఉంటుంది. ఇలాంటి పప్పును ప్రసాదాల్లో ఎక్కువగా వాడుతుంటారు. ఇవి కాకుండా బద్దలుగా ఇచ్చే జీడిపప్పులో కూడా చాలా రకాలు ఉంటాయి. ఇలా మొత్తంగా 16 రకాలు ఉద్దానంలో విక్రయిస్తుంటారు.

# అన్నమయ్య జిల్లాల్లో పురాతన విగ్రహాలు

కడప, జనవరి 24, అన్నమయ్య జిల్లాలో పొలంలో పురాతన విగ్రహం బయటపడింది. తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ ఏటగడ్డపల్లె సమీపంలో ఓ రైతు బుధవారం పొలం దున్నుతున్నాడు. ఈ క్రమంలో పొలంలో మహా విష్ణువు విగ్రహం బయటకు వచ్చింది.. దానిపై ఉన్న మట్టిని తొలగించి బయటకు తీశారు. ఈ విషయం తెలియడంతో స్థానికులు భారీగా తరలివచ్చారు.. స్వామివారి విగ్రహాన్ని పూజించి దర్శించుకున్నారు. ఈ విషయం స్థానిక తహసీల్దార్, పోలీసులకు తెలియడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు.. పొలంలో బయటపడిన ఆ విగ్రహాన్ని పరిశీలించారు. ఈ మహా విష్ణువు విగ్రహం దాదాపు మూడు అడుగుల ఎత్తు ఉంది.మహా విష్ణువు విగ్రహం బయటపడిన పొలాన్ని ఎవరూ దున్నకూడదని తహసీల్దార్ రైతులను ఆదేశించారు. అయితే నాలుగు రోజుల క్రితం కూడా ఆ సమీపంలోనే మరో రెండు విగ్రహాలు బయటపడ్డాయి. దీంతో ఆ పొలం ఉన్న ప్రాంతంలో పురాతన ఆలయ అవశేషాలు ఉంటాయని అనుమానిస్తున్నారు. ఈ మేరకు అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించేందుకు పురావస్తు శాఖ అధికారులను పిలిపించనున్నారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపడతామని తహసీల్దార్ తెలియజేశారు. పొలంలో బయటపడిన ఈ మహా విష్ణువు విగ్రహం ఏ కాలం నాటిదో పురావస్తు అధికారులు తేల్చాల్సి ఉంది. ఈ విగ్రహం బయటపడిన అంశం ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది.మరోవైపు మండలంలోని కోటకొండలోనే నాలుగు రోజుల క్రితం రైతు పొలంలో రెండు పురాతన రాతి దేవతా విగ్రహాలు బయటపడ్డాయి. మద్దిరాళ్లపల్లెకు చెందిన రంగారావు పొలాన్ని వెంకటేష్ అనే రైతు కౌలుకు తీసుకున్నాడు. ఆయన ఆదివారం రోజు ఆ పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నించగా.. వెంకటేష్ సోమవారం ఉదయం ఆ పొలం చూసేందుకు వెళ్లాడు. అక్కడ మట్టితో కప్పి రెండు రాళ్లులా కనిపించాయి. వెంటనే ఆ మట్టి తొలగించి చూడగా.. రెండు పురాతన రాతి విగ్రహాలుగా గుర్తించారు. వెంటనే ఈ విషయం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెలిసింది.. వెంటనే అక్కడికి చేరుకుని.. ఆ రెండు రాతి విగ్రహాలను పరిశీలించి ప్రత్యేక పూజలు చేశారు. తాజాగా మరో విగ్రహం కూడా బయటపడింది.

# ఏపీ కొత్త డీజీపీ రేసులో ముగ్గురు

విజయవాడ, జనవరి 24, ఏపీ ప్రస్తుత డీజీపీగా ఉన్న సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త పోలీస్ బాస్ ఎవరనేది ఆసక్తికరంగా మారింది. తిరుమలరావు ప్రస్తుతం డీజీపీతో పాటుగా ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతల్లో ఉన్నారు. ఆయన పదవీ విరమణ చేసిన తర్వాత ఆర్టీసీ ఎండీ పోస్టులో కొనసాగించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. మరి డీజీపీ ఎవరనే ప్రశ్నకు ప్రముఖంగా ముగ్గురు పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో సర్కార్ ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది..డీజీపీ రేసులో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు హరీశ్‌కుమార్ గుప్తా.. ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీగా పనిచేస్తున్న ఆయన గతంలోనూ డీజీపీగా పనిచేశారు.. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో.. అప్పటి డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డిని ఎన్నికల సంఘం బదిలీ చేసింది.ఆయన స్థానంలో 1992 బ్యాచ్‌కు చెందిన హరీశ్ కుమార్ గుప్తాను ఎన్నికల సంఘం డీజీపీగా నియమించింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో ఆయన ఆ పోస్టులోనే కొనసాగారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం హరీష్‌కుమార్ గుప్తా స్థానంలో.. సీహెచ్ ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఇప్పుడు ద్వారకా తిరుమలరావు రిటైర్‌మెంట్ సమీపిస్తుండడంతో మళ్లీ హరీశ్‌కుమార్ గుప్తాకు చాన్స్ ఇస్తారనే వార్త పోలీస్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది.అయితే సీనియార్టీ ప్రకారం చూసుకుంటే.. 1991 బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలోఉన్నారు. హరీశ్ కుమార్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు. మాదిరెడ్డి ప్రతాప్ గతంలో జగన్ హయాంలో ఆర్టీసీ ఎండీగా పని చేశారు. ఆ సమయంలోనే ఓ వివాదంతో విచారణను ఎదుర్కొన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ విచారణను నిలిపివేసింది.ఇవన్నీ పక్కన పెడితే ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమలరావునే కొనసాగిస్తారనే టాక్ కూడా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వినిపిస్తోంది.. ఇప్పటికైతే ప్రభుత్వం నుంచి ఆ దిశగా ఎలాంటి ప్రతిపాదనలు కేంద్రానికి వెళ్లలేదు. ఇన్ని గాసిప్స్ మధ్య సీనియర్ ఐపీఎస్ రవి శంకర్ అయ్యన్నార్ పేరు కూడా డీజేపీ రేసులో తెరమీదకు వచ్చింది..సాధారంగా సీనియార్టీ, సుదీర్ఘ సేవలను పరిగణలోకి తీసుకొని డీజీపీని ఖరారు చేస్తారు. అన్ని సమీకరణలు పరిశీలించాక విజయనగరం జిల్లాకు చెందిన హరీశ్ కుమార్ గుప్తా వైపే చంద్రబాబు మొగ్గుచూపుతున్నారనేది బలంగా వినిపిస్తోన్న టాక్.. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి తిరిగి వచ్చిన తర్వాత డీజీపీ నియామకంపై అధికారికంగా నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# స్టీల్ ప్లాంట్ లో ఏం జరుగుతోంది

విశాఖపట్టణం, జనవరి 24, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం నేపథ్యంలో.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ.11,444 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీ ప్రకటించింది. దీనిపై రాజకీయ నాయకులు, కార్మిక సంఘాల నేతలు, మేథావులు స్టీల్‌ప్లాంట్ గురించి చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు.. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని అంటున్నారు. మరోవైపు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. భద్రతా సిబ్బందిని తొలగిస్తున్నారు. ఇది ప్రైవేటీకరణలో భాగమేనని కార్మిక సంఘాల నేతలు చెబుతోన్నారు. ఏళ్ల తరబడి స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో నడిచే ఫైర్ స్టేషన్‌ను ప్రైవేట్‌కు వ్యక్తులకు ఇచ్చేందుకు టెండర్లు పిలిచారు. దీనిని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒకపక్క ప్యాకేజీతో హడావుడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. మరోవైపు ప్రైవేటీకరణ చర్యలు ఆపటం లేదని కార్మిక సంఘం నేత సీహెచ్ నర్సింగ్‌రావు విమర్శించారు. ఇప్పటికే కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో దాదాపు 800 మందిని రెన్యువల్ చేయలేదు. ఉద్యోగులు, అధికారులను వీఆర్ఎస్ పేరుతో పంపించే ప్రక్రియ సాగుతోంది. ఇంకోవైపు ఉద్యోగులకు ఇవ్వాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, ఎల్‌టీఏ, హెఆర్ఏలు నిలిపివేశారు. దసరా, దీపావళి బోనస్ పూర్తిగా ఆపేశారుప్రధాన గేటు వద్ద ఉండే సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బందిని తగ్గిస్తున్నట్లు.. సీజీఎం (వర్క్స్)కు సీనియర్ కమాండెంట్ లేఖ రాశారు. సాధారణ షిఫ్టుల్లో లోపలికి, బయటకు వచ్చే సమయంలో వాహనాల తనిఖీలు చేసే సిబ్బందిని కుదించారు. జనవరి 22నుంచే తగ్గింపు వర్తించేలా లేఖలో పేర్కొన్నారు. దీంతో 10 నుంచి 12 మంది ఉండే సీఐఎస్ఎఫ్ సిబ్బంది స్థానంలో.. కేవలం నలుగురిని మాత్రమే ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు

# రిపబ్లిక్ పరేడ్ లో ఏటికొప్పాక బొమ్మలు

విశాఖపట్టణం, జనవరి 24, గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ ఏటికొప్పాక బొమ్మల శకటం (ఏటికొప్పాక బొమ్మలు- ఎకో ఫ్రెండ్లీ చెక్క బొమ్మలు థీమ్) ఎంపికైంది. తెలుగువారి సంప్రదాయాలను ప్రతిబింబించేలా అధికారులు ఈ శకటానికి రూపకల్పన చేశారు. ఇందులో ఏర్పాటుచేసిన శ్రీవేంకటేశ్వరస్వామి రూపం అందర్నీ ఆకట్టుకొనేలా ఉంది. ఇందులోనే వినాయకుడి ప్రతిమ, హరిదాసు, బొమ్మలకొలువు, చిన్నారుల ఆటపాటలకు సంబంధించిన చిత్రాలకు స్థానం కల్పించారు.అనకాపల్లి దగ్గరలోని వరాహనది ఒడ్డున ఉన్న ఏటికొప్పాక గ్రామం పేరుతో ఈ బొమ్మలు ప్రసిద్ధిగాంచాయి. 2020 ఆగస్టు 30న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశీయంగా తయారయ్యే బొమ్మలను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిస్తూ ఈ ఏటికొప్పాక బొమ్మల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "చెక్కతో తయారుచేసే ఈ బొమ్మల్లో ఎక్కడా వంపు కోణం కనపడకపోవడం విశేషం. ఏటికొప్పాకలాంటి పర్యావరణ అనుకూల బొమ్మలను ప్రోత్సహిద్దాం'' అని ప్రధాని అందులో పిలుపునిచ్చారు.కర్ణాటక (లక్కుండి: రాతి చేతిపనుల ఊయల), గోవా (గోవా సాంస్కృతిక వారసత్వం), ఉత్తరాఖండ్ (ఉత్తరాఖండ్: సాంస్కృతిక వారసత్వం, సాహస క్రీడలు), హర్యానా ( భగవద్గీతను ప్రదర్శిస్తోంది), జార్ఖండ్ (స్వర్ణిమ్ జార్ఖండ్: ఎ లెగసీ ఆఫ్ హెరిటేజ్ అండ్ ప్రోగ్రెస్), గుజరాత్ (స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్), పంజాబ్ (పంజాబ్ జ్ఞాన భూమి), ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 - స్వర్ణిమ్ భారత్ విరాసత్ ఔర్ వికాస్), బీహార్ (స్వర్ణిం భారత్: విరాసత్ ఔర్ వికాస్ -నలంద విశ్వవిద్యాలయం), మధ్యప్రదేశ్ (మధ్యప్రదేశ్ కీర్తి: కునో నేషనల్ పార్క్- ది ల్యాండ్ చీతలు), త్రిపుర (శాశ్వత భక్తి: త్రిపురలో 14 దేవతల ఆరాధన - ఖర్చీ పూజ), పశ్చిమ బెంగాల్ ('లక్ష్మీ భండార్' ఒ 'లోక్ ప్రసార్ ప్రకల్ప' - బెంగాల్‌లో జీవితాలను శక్తివంతం చేయడం, స్వావలంబనను పెంపొందించడం), చండీగఢ్ (చండీగఢ్: వారసత్వం, ఆవిష్కరణ, స్థిరత్వం, సామరస్య సమ్మేళనం), ఢిల్లీ (నాణ్యమైన విద్య), దాద్రా నగర్ హవేలీ, డామన్ మరియు దయ్యూ (కుక్రి స్మారక చిహ్నంతో పాటు డామన్ ఏవియరీ బర్డ్ పార్క్ - భారత నావికాదళంలోని పరాక్రమ నావికులకు నివాళి) శకటాలు ప్రదర్శిస్తారు.సామాజిక న్యాయం, సాధికారత శాఖ (భారత రాజ్యాంగం, మన విరాసత్ (వారసత్వం), వికాస్, పథ్-ప్రదర్శక్ మూలస్తంభం), గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ (జంజాతీయ గౌరవ్ వర్ష్), మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (మంత్రిత్వ శాఖ సమగ్ర పథకాల కింద పోషించబడిన మహిళలు, పిల్లల బహుముఖ ప్రయాణం), నూతన ఒ పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (స్వర్ణిమ్ భారత్: వారసత్వం, అభివృద్ధి), గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (లఖ్‌పతి దీదీ), ఆర్థిక సేవల విభాగం (దేశం ఆర్థిక పరిణామంలో అద్భుతమైన ప్రయాణం), భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ (ఐఎండి) (తీవ్ర వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం - ప్రాణాలను, జీవనోపాధిని కాపాడటం), పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ (స్వర్ణ భారత వారసత్వం, అభివృద్ధి దేశ స్వదేశీ పశువుల జాతులను స్థిరమైన గ్రామీణ వృద్ధికి చిహ్నాలుగా గౌరవించడం), మంత్రిత్వ శాఖ సంస్కృతి (స్వర్ణిమ్ భారత్: వారసత్వం, అభివృద్ధి), సిపిడబ్ల్యుడి (పుష్ప శకటంతో 75 సంవత్సరాల భారత రాజ్యాంగం) శకటాలను ప్రదర్శించనున్నాయి.రిపబ్లిక్ డే పరేడ్‌లో తొలిసారిగా 'శశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో త్రి-దళాల శకటం పాల్గొననుంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. జనవరి 26న 76వ రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా ఉమ్మడిత్వం, సమైక్యత స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, త్రి-దళాల శకటం కర్తవ్య పథంలో తొలిసారిగా ప్రదర్శించనున్నట్లు తెలిపింది. 'శశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో ఈ శకటం సాయుధ దళాలలో ఉమ్మడిత్వం, సమైక్యత దృక్పథాన్ని ప్రదర్శిస్తుంది, ఇది జాతీయ భద్రత, కార్యాచరణ నైపుణ్యాన్ని నిర్ధారిస్తుంది.ఈ శకటం త్రివిధ దళాల మధ్య నెట్‌వర్కింగ్, కమ్యూనికేషన్‌ను సులభతరం చేసే జాయింట్ ఆపరేషన్స్ రూమ్‌ను వర్ణిస్తుంది. ఇది స్వదేశీ అర్జున్ మెయిన్ బ్యాటిల్ ట్యాంక్, తేజస్ ఎంకెఐఐ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ విశాఖపట్నం ఒ రిమోట్లీ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్‌తో భూమి, నీరు, గాలిలో ఆపరేషన్‌ను ప్రదర్శించే యుద్ధభూమి దృశ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఇది బహుళ-డొమైన్ ఆపరేషన్లలో త్రి-సేవల సినర్జీని ప్రతిబింబిస్తుంది. రక్షణలో 'ఆత్మనిర్భరత' సాధించాలనే దార్శనికతకు ఈ వేదికలు ఉదాహరణగా నిలుస్తాయి.

# కిలీ ఇంటి పట్టాల కేసు కంచికేనా....?

**పలువురు అమాయకులపై అప్పట్లో కేసులు నమోదు**
**బద్వేల్ నియోజకవర్గంలో 20 వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు కబ్జా**
**అంచనా వేసిన పోలీస్ రెవెన్యూ అధికారులు**
**ప్రభుత్వ ఇంటి స్థలాలు నకిలీ పట్టాల తయారీలో డాన్ కీలకం**

బద్వేలు, బద్వేలు,లో భూభాగోతం రెండు సంవత్సరాల క్రితం వెలుగులోకి వచ్చింది అప్పట్లో కొందరు వైసీపీ నేతలు రెవిన్యూ సిబ్బందితో కుమ్మక్కై డీకేటీ పట్టా భూములకు సైతం నకిలీ పట్టాలు తయారు చేయించి విక్రయాలు చేశారు కోట్లాది రూపాయల సొమ్ము చేసుకున్నారు దీనిపై అప్పటి ఆర్డీవో దృష్టి పెట్టడంతో 17 మందిపై కేసు నమోదు అయింది నిందితులనుంచి పెద్ద ఎత్తున నకిలీ పట్టాలు రెవెన్యూ స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు ఆ తరువాత ఈ కేసు మరుగున పడింది బద్వేల్ లో భూ అక్రమాలపై తాజాగా కూటమి ప్రభుత్వం చర్యలకు దిగింది ఈ నేపథ్యంలో నకిలీ పట్టాల కేసులపై దృష్టి సారించినిందితులకు శిక్ష పడేలా చేయాలని బాధితులు సంబంధిత అధికారులను కోరుతున్నారుబద్వేల్ పట్టణం బద్వేలు గోపవరం మండల కలయిక పట్టణానికి సంబంధించి గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ పొలం ఎక్కువగా ఉంది ఎక్కువ శాతం ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు ఉన్నాయి పట్టణం నానాటికి విస్తరిస్తుంది చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు తమ పిల్లల చదువుల కోసం వృత్తి వ్యాపారాల రిత్యా బద్వేల్ పట్టణానికి వచ్చి నివాసం ఉంటున్నారు దీంతో స్థలాల ధరలకు రెక్కలు వచ్చి డీకేటి భూములు కూడా లక్షల రూపాయలు పలుకుతున్నాయి ఈ క్రమంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో డీకేటి భూములకు నకిలీ పట్టాలు విక్రయించి భూముల వివాదాలకుతెర లేపారు భూమాఫియా గ్యాంగ్ బద్వేల్ లో ప్రభుత్వ స్థలాలను పేదల భూములను నకిలీ పట్టాలతో ఆక్రమించిన తీరు అప్పట్లో కడప జిల్లాలో కలకలం రేపింది ఈ వ్యవహారంలో కొందరు వైసీపీకి చెందిన నేతలు ప్రధానంగా బద్వేలు పట్టణంలో కీలకమైన ఎన్జీవో కాలనీలో నకిలీ పట్టాలు పుట్టించి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి బద్వేలు రెవెన్యూ డివిజన్ అయిన తర్వాత మొదటి ఆర్డిఓ ఆకుల వెంకటరమణ నకిలీ పట్టాలపై ఉక్కు పాదం మోపడంతో ఈ వ్యవహారం బయటికి వచ్చింది నకిలీ ఇంటి పట్టాల తయారీలో కీలక సూత్రధారులు పాత్రధారులపై మెరుపుదాడులు చేశారు చాలావరకు ఆధారాలు సేకరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు అప్పట్లో పోలీస్ శాఖ కూడా హడావుడి చేసి 17 మందిపై కేసు నమోదు చేసింది ఈ 17 మందిలో కొందరు ఏ పాపం తెలియని వారు కూడా ఉన్నారు అయితే కొందరి మాత్రమే అరెస్ట్ చేశారు మరికొందరు వైసీపీకి చెందినవారు కావడంతో వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదు భూముల కబ్జాలు బయటికి తీసి నకిలీల గుట్టు రట్టు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన తీరు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది అప్పట్లో బద్వేలు భూముల దందాపై ఇటు పోలీస్ ఇటు రెవెన్యూ శాఖలు చేపట్టిన చర్యలపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి ఒక బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో దాదాపు 20 వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు కబ్జాలకు గురి అయినట్లు రెవెన్యూ పోలీస్ అధికారులు అంచనా వేశారునకిలీ పట్టాలతో భూముల ఆక్రమునకు సంబంధించి బద్వేల్ లో వైసీపీకి చెందిన పెద్దలబండారం బయటపడుతుందని అందరూ ఎదురు చూశారు అయితే ఏమైందో ఏమోగానీ ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నకిలీ పట్టాల కేసు గప్చిప్ అయింది నకిలీ దందా నడిపే వారిపై మాత్రం చర్యలు తీసుకున్నారు తప్ప దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులపై చర్యలు తీసుకోలేదు వారు ఎవరు అనే విషయాలపై ఆరా తీసి ఉంటే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయి ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ అధికారులు ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది కాగా బద్వేల్ మండలం ఒక గ్రామానికి చెందిన డాన్ బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఇంటి స్థలాలు కబ్జా చేయడంలో నకిలీ ఇంటి పట్టాల తయారీలో చాలా కాలంగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికీ అధికార పార్టీని అడ్డుపెట్టుకొని కబ్జాలు నకిలీ పట్టాలుతయారు చేయించడంలో మునిగి పోయినట్లు తెలిసింది నకిలీ పట్టాలు భూముల కబ్జాలపై పోలీసులు కేసు నమోదు చేసిన ఏడుగురి మాత్రమే అరెస్ట్ చేశారు మిగిలిన పదిమంది వైసిపి నాయకులు కవడంతో వారిపై కేసులు నమోదు చేసిన అరెస్ట్ చేయలేదు బద్వేలు పట్టణంలో గత 10 సంవత్సరాలుగా నకిలీ పట్టాలతో భూముల వివాదాలు జరుగుతూనే ఉన్నాయి ముఖ్యంగా వైసిపి ప్రభుత్వ హయాంలో ఇవి భరించలేనంత ఎక్కువయ్యాయి దీని వెనుక బద్వేలు నియోజకవర్గానికి చెందిన వైసిపి ముఖ్య నేతకు కావలసినవారు ఉండడంతోనే అప్పట్లో పోలీసులు రెవెన్యూ వారు ఈ కేసును పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి.ఏదైనా కేసులో చిన్న క్లూ దొరికితే చాలు దాన్ని శోధించి కలుగులో ఉన్న ఎలుకను పోలీసులు బయటికి తీసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయికానీ బద్వేలు లో రెండు సంవత్సరాల క్రితం వెలుగు చూసిన నకిలీ పట్టాలకు సంబంధించిన కేసులో ఎస్సీ ఎస్టి బిసి కులాలకు చెందిన వారిని మాత్రమే అరెస్టు చూపించారు ప్రముఖుల పేర్లు బయటికి వచ్చినప్పటికీ వారి అక్రమాల వ్యవహారం బయటికి పొక్కనివ్వకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం మారింది అధికారులు మారారు ఇప్పటికైనా నకిలీ పట్టాల భూములు కబ్జాల కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని దీని వెనుక ఉన్న అసలు వ్యక్తులను బయటపెట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు నకిలీ పట్టాల కేసు ప్రభుత్వ భూముల కబ్జాల విషయంలోనూ ఇప్పటికే బద్వేలు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం

## రామాలయంలో శ్రీ వల్లీ దేవర సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 24- : నంద్యాలపట్టణంలోనిసంజీవనగర్ రామాలయంలో భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం గం 7-30 ప్రాతఃకాల పూజలు, మహాసుదర్శన యాగం, శ్రీ సుబ్రమణ్య యాగం, మహా మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం : ప్రదోషకాల పూజలు, శ్రీ వల్లీదేవసేనా సమేత శ్రీ సుబ్రమణ్యస్వామి కల్యాణం సహస్రనామ భస్మార్చన హారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు.

## శిరస్త్రాణం ధరిస్తే అది మిమ్మల్ని కాపాడుతుంది



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 24- శిరస్త్రాణం ధరించడం వల్ల అది మిమ్మల్ని కాపాడుతుందని జిల్లా పోలీసు అధికారులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నిబంధనలు మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మోటర్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించడం వలన కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలా హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల కళ్ళలో దుమ్ము దులి పడకుండా రక్షణగా ఉండటమే కాకుండా అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మద్యం సేవించి గాని మరియు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం కానీ చేయకూడదన్నారు. మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ మరియు ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయకూడదాని ఎవరైనా పోలీసుల మాటలను వినకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టి వారిపెచట్టప్రకారంచర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబందనలు పాటించి సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు .

## కాటసాని దంపతులను సన్మానించిన నేతలు



కల్లూరు, జనవరి 24 : వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డిని మరియు కాటసాని శివ నరసింహారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పాణ్యం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన హేమలత ఎస్సీ సెల్ అధ్యక్షురాలు)మరియు బోయ శివ కుమార్ (గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు) మరియు జానకమ్మ (అంగన్ వాడివింగ్ అధ్యక్షురాలు) మరియు లక్ష్మి ప్రసాద్ (సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులు). శుక్రవారం నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని మరియు కాటసాని ఉమామహేశ్వరమ్మని మరియు పాణ్యం యువనాయకులు కాటసాని శివ నరసింహ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు.

# జర్నలిస్టులకు ఈ శ్రమ కార్డులు పంపిణీ చేసిన డాక్టర్ శంకర్ శర్మ





విభారే న్యూస్. కర్నూల్ జనవరి 24.జర్నలిస్టులకు ఈ-శ్రమ కార్డు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీవైద్యులుశంకర్శర్మతెలిపారు.కలెక్టర్ కార్యాలయం లోని సమాచార భవనంలో వర్కింగ్ జర్నలిస్టులకు డాక్టర్ శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఈ-శ్రమ కార్డులు పంపిణీ చేశారు. లేబర్ కార్యాలయ అధికారులు,సిబ్బంది సమాచార భవనం వద్దకు వచ్చి విలేకరులకు ఈ-శ్రమ కార్డులను ఆన్ లైన్ లో నమోదు చేసి ముఖ్య అతిథి డాక్టర్ శంకర్ శర్మ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టుల విధి నిర్వహనలో ఎలాంటి రక్షణ లేకుండా ఉంటారని అలాంటి వారికి ఈ-శ్రమ కార్డులు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విలేకరులకు వార్తల విషయంలో దౌర్జన్య కారులతో, గుండాలతో ప్రాణాపాయ పరిస్థితులుఉంటాయన్నారు.ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన వారి హక్కుల గురించి తెలుసుకోవాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విలేకరులకు ఎలాంటి సదుపాయాలు ఇస్తున్నారో తెలుసుకోవాలని సూచించారు. అందులో భాగంగానే ఈ-శ్రమ కార్డులు పంపిణీ చేశామని ఈ కార్డు ద్వారా జర్నలిస్టులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారికుటుంబసభ్యులకునష్టపరిహారం వస్తుందన్నారు .ఈకార్యక్ర మంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు శ్రీలక్ష్మి, కేశన్న, రాంప్రసాద్, విలేకరులు రామస్వామి, చెన్నయ్య, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అభివృద్ధే మా ధ్యేయం

### రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 24- నంద్యాలను అభివృద్ధే చేయడమే మా ధ్యేయం లక్ష్యం అని రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో పలు ప్రాంతాలలో రోడ్లకు పైప్ లైన్ కు. డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. నంద్యాల టౌన్ లో 35 వ వార్డు సలీం నగర్ ,14 వ వార్డు సరస్వతి నగర్ , 24 ,25 వార్డు నౌమాన్ నగర్, 27 వ ఏబీఎన్ చర్చ్ ఆర్చ్ దగ్గర నూతన సీసీ రోడ్లకు , డ్రైనేజీ కాలువలకు , మున్సిపాలిటీ వాటర్ పైప్ లైన్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు గత వైసిపి ప్రభుత్వం లో రోడ్లు కాలువలు మంచినీటి వసతి లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు . ఆ సమస్యలను గమనించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారన్నారు . ఇచ్చిన హామీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ ని నవ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే దిశలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రోడ్లను , కాల్వలను , మున్సిపాలిటీ పైప్ లైన్ పనులను ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగానే నంద్యాలలో పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు . నంద్యాల స్థానిక 25వ వార్డు నందుగల కుబ్రా మసీద్ ను నూతన అంగులతో నిర్మించడానికి ప్రభుత్వం ఇటీవలే వారికి అమౌంట్ శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. దానికి సంబంధించి శుక్రవారం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా. , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. ఎమ్ ఈ గురప్పయాదవ్. మున్సిపల్ డీఈలు. ఏఈ లు, కుబ్రా మసీద్ కమిటీ సభ్యులు మరియు టిడిపి వార్డు ఇంచార్జ్ లు , టిడిపి వార్డు అధ్యక్షులు , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# బాలికల ఆత్మ గౌరవంపై వక్తృత్వపు పోటీలు




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 24-ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన రావు,రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మి సౌజన్య ,నంద్యాల ఐఎంఏ పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి,ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద,డాక్టర్ సుసుమ,విజయ్ కుమారి, రామకృష్ణ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికల ఆత్మగౌరవంపై ఆంగ్లంలో, తెలుగులో నిర్వహించిన వక్తృత్వపు పోటీలలో నంద్యాల పట్టణం, పరిసర ప్రాంతాల నుండి 170 మంది హై స్కూల్ బాలికలు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న బాలికలు అందరికీ ప్రశంస పత్రాలు అందజేశారు. వక్తృత్వ పోటీల న్యాయ నిర్ణేతలుగా నరేష్ బాబు, శేష ఫణి ,నరేంద్ర ,ప్రేమ్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యులు అరిఫా భాను, నాగరేఖ, పెసల సునీత, రాధిక, శిల్పా,ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, కోశాధికారి సురేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఫరూక్ పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

### ముద్దం నాగ నవీన్ ఎస్సీ. ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 24- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పై అసత్య ప్రచారాలు చేస్తే సహించే ప్రసక్తి లేదని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం నాగ నవీన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన లో వివరించారు .ముద్దం నాగ నవీన్ మాట్లాడుతూ ఇటీవల నందమూరి నగర్ మరియు వైఎస్ నగర్ పర్యటనలో మంత్రి ఫరూక్ మాట్లాడిన అంశాలను వక్రీకరించి,లేనిది ఉన్నట్లు,ఉన్నది లేనట్లుప్రచారం చేయడం అనేది నాగరిక సమాజానికి తగినదికాదనితీవ్రంగాఖండించారు.సామాజిక మాధ్యమాల్లో కుల ప్రస్తావన తీసుకువచ్చి అసత్య పోస్ట్లు వేయడం చాలా బాధాకరమని అభిప్రాయపడ్డారు.అసత్య ప్రచారాలను ఖండిస్తూ కొందరు వ్యక్తులు వ్యక్తిగత లాభాల కోసం మంత్రి ఫరూక్ పేరును చెడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.పనిచేసే వారి ప్రతిభను మెచ్చుకోవడం సహజం, పనిచేయనివారిని పని చేయలేదని అనడం సహజం అన్నారు. ఇలాంటి ప్రచారాలు మళ్లీ పునరావృతమైతే,ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని వర్గాల వారు నిజమైన సమాచారం మాత్రమే పంచుకోవాలి. సంఘంలో ఏకతా, శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సమాజ శ్రేయస్సు కోసం సమర్థ నాయకుడిని చెడగొట్టే ప్రయత్నాలను అడ్డుకుంటామని ఆయన అన్నారు

## గీతా కార్మికులకు 10 మద్యం షాపులు కేటాయింపు జాయింట్ కలెక్టర్ నవ్య



కర్నూలు, జనవరి 24(శ్రీచక్ర): కర్నూలు జిల్లాలోని గీత కులాలకు రిజర్వ్ చేసిన 10 మద్యం షాపులను ఉపకులాల వారిగా యూనిట్ షాపులు ఏర్పాటు చేసే ప్రాంతా లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ బి. నవ్య శుక్రవారం ఉదయం 11 గంటలకు తమ కార్యాలయంలో వీడియో కవరేజ్ చేసి లాటరీ ద్వారా గీత ఉపకులాలకి అనగా గౌడ్ లకు (3) కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్, కృష్ణగిరి మండలం, కౌతాళం మండలం ఈడిగలకు ఆదోని మున్సిపాలిటీ, ఆదోని రూరల్ మండలం, మద్దికెర, కోసిగి, చిప్పగిరి గౌడ లకి యెమ్మిగనూరు మున్సిపాలిటీ షాపులను కేటాయించినారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మచ్చ సుధీర్ బాబు, ఇంచార్జ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్ చంద్రహస్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 14 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుఢ్య పరీక్షలు

### కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 310 మంది అభ్యర్ధులు ఎంపిక

కర్నూలు, జనవరి 24( పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్లో14వరోజుదేహదా రుఢ్య పరీక్షలుప్రశాంతంగాముగిశాయి .ఈ దేహాదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా దగ్గరుండిపర్యవేక్షించారు.600మందిఅభ్యర్ధులను పిలిచారు .484మంది అభ్యర్డులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్వెరిఫికేషన్తర్వాతఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరంవీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు,100 మీటర్లపరుగుజంప్ పరీక్షలు నిర్వహిం చారు.1600మీటర్ల పరుగుపరీక్షలో 345మందిఅభ్యర్థులుఅర్హత సాధిం చారు.100మీటర్ల పరుగు పరీక్షల 215 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.లాంగ్ జంప్ లో 304 మంది అభ్యర్థులు అర్హత సాధిం చారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్)పరీక్షకు14వరోజు 310 మంది అభ్యర్ధులుఅర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీతో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు ఉన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190